గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ నూతి రామ మోహన రావు

మరియు

గౌరవనీయులైన డాక్టర్ జస్టిస్ బి. శివ శంకరరావు

సి.ఎమ్.ఎ.నెం. 101/2016

ఉత్తర్వు:

(గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ నూతి రామ మోహన రావు ద్వారా వెలువరించబడినది)

విద్యావంతులైన న్యాయవాది శ్రీ ఎస్ నిరంజన్ రెడ్డి, అప్పీలు దారుని తరపున, ప్రతివాదుల తరుపున హాజరైన విద్యావంతుడైన న్యాయవాది శ్రీ సుశాంతలు ఆలకించబడినారు.

పార్టీ తరుపున శ్రీ సుశాంత్ నివేదించిన సమర్ధవంతమైనా శైలినిని మేము ప్రశంసించినప్పటికీ, కానీ ఏది ఏమైనా, తేదీ. 03.02.2016 న, విద్యావంతులైన III అదనపు ప్రధాన న్యాయ మూర్తి సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ జారీ చేసిన సవాలు చేయబడిన ఉత్తర్వులో, మాకు ఎక్కువ వివేచనలు విడిచి పెట్ట లేదు.ప్రతివాది ఒ.పి.నెం.202/2016 లో దరఖాస్తుదారుడైన తేదీ 04.02.2015 సవరించబడిన ఒప్పందముతో పాటుగా, తేదీ 01.10.2014 సాధారణ సేవల ఒప్పందమును, రద్దు చేయుట నుండి అందలి ప్రతివాదిని నిరోధించుచూ, శాశ్విత నిషేధ ఉత్తర్వు ను అమలు చేయుటను కోరుతూ మధ్యవర్తి పరిష్కారము మరియు రాజీ చట్టం 1996 సెక్షన్ 9 క్రింద వేసేను.అతిస్వల్ప అంశాలపై మేము సి.ఎమ్.ఎ.ను పరిష్కరించుచుండుట వలన ఇరు పక్షములు నివేదించిన, అనేక వాద ప్రతివాదనలను మేము ఉద్దేశించుటలేదు.

తేదీ. 03.02.2016 న, విద్యావంతులైన III అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ వారు జారీ చేసిన ఉత్తర్వు క్రింది విధంగా చదువ బడును:

" దరఖాస్తుదారుని తరపు న్యాయవాది వాదన అలకించబడినారురికార్డులను పరిశీలించబడినవి.అనుకూలత యొక్క సమతూల్యత లో ప్రాధమికత ఆధారముగా, మరియు ధరఖాస్తుదారుని వైపు మొగ్గుచూపుతున్న సరిచేయి వీలుకాని నష్టమును, అంశమును పరిగణించి, తదుపరి

ఉత్తర్వులు వరకు మధ్యంతర నిషేధ ఉత్తర్వు జారీ చేయుట కోరదగినదిగా గమనించబడినది. తేదీ 04.02.2018 సవరించబడిన ఒప్పందముల తో పాటుగా, నెం. సి. డబ్ల్యూ. 558370 గల తేదీ. 01/10/2014 సాధారణ సేవల ఒప్పందమును రద్దు చేయుట నుండి ప్రతివాదిని నిరోధించుటకు ఆ ప్రకారముగా మధ్యంతర నిషేధ ఉత్తర్వు జారీ మరియు నోటీసు తేదీ 15.02.2016 నాటికి చేయుబడినది సి.పి.సి. ఆర్డర్ 39 రూల్ 3(ఎ) ను కోరినట్లు చేయవలెను."

ప్రాధమికంగా కేసు వున్నదని కనుగొనబడినట్లుగానీ అనుకూలత యొక్క సమతుల్యత *ఎక్కడవున్నదనిగానీ* ఒ.పి. లో పిటిషనరుకు సంభవించు సరిచేయజాలని నష్టము యొక్క స్వభావమునకు గాని, కారణములు నిర్ణయించబడలేదు.

న్యాయధికారి తీసుకున్న నిర్ణయమునకు కారణములు ఇవ్వవల్సి యుండును కారణాలు జీవితానికి ముడిపడియుండును. అధికారుల ఆలోచనా సరళి ఏ విధంగా పని చేసియున్నదనుదానికి అవి మార్గదర్శనము చేయును.ఉత్తర్వు జారీ చేయుట లో కోర్టు ఏ కారణములు చూపనందదున, మేము అనుమానం లో వుండిపోయాము.

పిటీషనరు ఒక సమాచార సాంకేతికతను అందించువాడు, తన సిబ్బంది సభ్యులు గా పెద్ద సంఖ్య లో ఉద్యోగులను నియమించును. ఒ.పి. లో పిటీషనురుగా వున్న ప్రస్తుత ప్రతివాది తో ఒప్పందము చేసుకొనేను, అది ఒక రెస్టారెంటు నడుపు మరియు ఆహారములను అందించు సేవలను ఇచ్చును.అందువలన, ఒ.పి. పెండింగు లో వుండగా, అటువంటి ఒప్పందము స్వాధీనం లో ఉండుటను అనుమతించుట అవసరమా కాదా అనునది జాగరూకత నిర్ధారణ చేయబడినదా లేదా అనునది జాగరూకతతో నిర్ధారణ జరుగవలేను.క్రింది కోర్టు యొక్క తేదీ. 03.02.2016 డాకెట్టు ఉత్తర్వును చిన్న కారణం పైన మాత్రమే మేము రద్దు చేయుచున్నాము మరియు ఒ.పి. ని పూర్వ స్థితికి తేబడినది, అందులోని ఏవిధమైన మధ్యంతర ఉత్తర్వులు, ఉన్నట్లుయితే వాటితో పాటు చట్ట ప్రకారం మరియు అంతిమ నిర్ణయమునకు గల కారణములను నిర్ధారించుచు, తాజాగా పరిగణించవలెను.వీలైనంత త్వరగా అయితే అంత త్వరగా అనగా ఈ ఉత్తరువు ప్రతి అందిన తేదీ నుండి నాలుగు వారాల కాలం లోపుగా ఈ అంశమును ఆలకించబడి మరియు విష్టతలపై పరిష్కరించబడునని మేము ఆశించుచూన్నాము మరియు విశ్వసిస్తున్నాము.

వీలైనంత త్వరితంగా ఈ ఉత్తరువును పంపవలెనని రిజిస్ట్రీ ఆదేశింపబడినది. మా ద్వారా నేడు ఈ సి.ఎం.ఏ లో జారీ చేయబడిన ఉత్తర్వును, రికార్డులోనికి తీసుకొనుటకు, దానిపై చేర్యా తీసుకొనుటకు, ఇరుపక్షాల విద్యావంతులైన న్యాయవాదులు సముచితమైన మెమోను కోర్టులో దాఖలు చేయుటకు స్వేచ్ఛ

ఇవ్వబడినది.

దీనితో, అప్పీల్ పరిష్కరించబడినది.ఖర్చులు లేవు.

ఆ క్రమంలో ఇతర పిటీషన్లు ఏమైనా పెండింగు లో వున్నట్లుయితే అవి ముగించబడినవి.ఖర్చులు లేవు.

నూతి రామ మోహన రావు, న్యాయమూర్తి

డా. బి శివ శంకర రావు, న్యాయమూర్తి

తేదీ: 01.04.2016